క్లుప్తంగా

నేడు బీసీ నిరుద్యోగ జేఏసీ సర్వసభ్య సమావేశం

కాచిగూడ: బీసీ యువజన, నిరుద్యోగ జేఏసీ సర్వసభ్య సమావేశం ఈరోజు ఉదయం 10 గంటలకు కాచిగూడలోని అభినందన్ గ్రాండ్‌లో జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్ ప్రకటించారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొంటారని ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. యువత, బీసీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

నేడు ఆలయ హుండీ లెక్కింపు

చిక్కడపల్లి: చిక్కడపల్లి వివేక్‌నగర్ ఆంజనేయ స్వామి ఆలయం హుండీ లెక్కింపు సోమవారం ఉదయం 9.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మురళీప్రసాద్, ఈఓ ఎం.దేవనాథం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు, భక్తులు, ధర్మకర్తల మండలి సభ్యుల సమక్షంలో లెక్కింపు జరుగుతుందని భక్తులు ఈ లెక్కింపులో పాల్గొంటారని తెలిపారు.

విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం


ప్రవీణ్‌కుమార్

అంబర్‌పేట: తెలంగాణ విద్యావ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని బీజేపీ సెంట్రల్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. ఈనెల 20న రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని నిర్వహించడం అర్థరహితమని ఆదివారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ప్రతి విద్యా సంవత్సరం విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిందని ఆయన మండిపడ్డారు. ప్రశ్న పత్రాల లీకేజీ, అసమర్థంగా పరీక్షల నిర్వహణ, ప్రశ్న పత్రాలను దిద్దడం వంటి అంశాలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల ఆగడాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.

నీటి సమస్యకు పరిష్కారం


మరమ్మతు పనులను పరిశీలిస్తున్న పూస గోరఖ్‌నాథ్ తదితరులు

ముషీరాబాద్: ముషీరాబాద్ డివిజన్‌లోని ఫ్రెండ్స్‌కాలనీలోని పవర్‌బోరింగ్ గత కొన్ని నెలలుగా పనిచేయకపోవడంతో ఈ సమస్యను ఎమ్మెల్యే ముఠా గోపాల్ దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పూసగోరక్‌నాథ్ అన్నారు. ఆదివారం ఫ్రెండ్స్ కాలనీలో పాడైన పవర్‌బోరింగ్‌లకు జలమండలి అధికారులు మరమ్మతులు చేపట్టారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్ తదితరులు మరమ్మతు పనులను పరిశీలించారు. ఫ్రెండ్స్ కాలనీ అసోసియేషన్ నాయకులు గంగారాం, సహదేవ్‌గౌడ్, సారథి, ముత్యాలు తదితరులున్నారు.

ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి



కాచిగూడ: ఆర్య వైశ్యులు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించాలని దీనికి విద్యార్థి దశ నుంచే నిరంతరం శ్రమించడం అలవాటు చేసుకోవాలని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ అన్నారు. హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కాచిగూడలో జరిగిన కార్యక్రమంలో పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన ఆర్యవైశ్య విద్యార్థినీవిద్యార్థులకు ప్రోత్సాహక మెడల్స్, ప్రశంసాపత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైశ్యులు సమాజసేవకు ముందుకు రావాలన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలని సూచించారు. హిమాయత్‌నగర్ డిప్యూటీ ఈఓ విజయలక్ష్మి, హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు సరాబు లక్ష్మణ్ గుప్తా, రఘువీర్, శివకుమార్, ప్రకాష్ గుప్తా, మ్యాడం దయాకర్ గుప్తా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

కాచిగూడ: మహజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో జిల్లాల అధ్యక్షులు, వివిధ మోర్చాల ప్రతినిధుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. పార్టీ పటిష్టతకు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 26 న దళితమోర్చా ఆధ్వర్యంలో జరిగే దళిత యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. బీజేపీ నేతలు పాండుయాదవ్, సురేందర్ రెడ్డి, శ్యామ్‌సుందర్‌గౌడ్, కృష్ణాగౌడ్, సందీప్ సాయి, రాహుల్ చంద్ర, క్రాంతి కిరణ్, పందిర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ రచనశ్రీ


గజమాలతో ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను సత్కరిస్తున్న దృశ్యం

కవాడిగూడ: నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని నియోజకవర్గ ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ పిలుపునిచ్చారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గం కవాడిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎస్.డి.సాయికృష్ణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జెండాను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఎగురవేశారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో ప్రజలందరూ పాల్గొనాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో అన్ని బస్తీల్లో ప్రజలకు అనుగుణంగా తాగునీటి, డ్రైనేజీ పైపులైన్ల ఆధునీకరణతో పాటు సీసీ రోడ్లు, వీడీసీరోడ్లు, కమ్యూనిటీహాల్స్, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తూ.. ముందుకు సాగుతున్నామన్నారు. యువజన విభాగం నాయకుడు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వల్లాల శ్యామ్ యాదవ్, ఎస్‌డీ సాయికృష్ణ, నాయకులు వల్లాల శ్రీనివాస్‌యాదవ్, రాజశేఖర్‌గౌడ్, రాంచందర్, రాజేష్, రవియాదవ్, శ్రీకాంత్, లడ్డు, ప్రభాకర్, రాజు, మధు, విఠల్, దుర్గాప్రసాద్, శ్రీహరి, జమాలుద్దీన్, సంతోష్, బాలకృష్ణ, రాజు, ఉమేష్, రఫీయుద్దీన్, మహేష్, రఫీయాబాను, ప్రవీణ్‌గౌడ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి..

◆ అన్ని డివిజన్లలో రాజకీయాలకు అతీతంగా తాగునీటి, డ్రైనేజీ పైపులైన్లను ఆధునీకరించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో నియోజకవర్గ ప్రజలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. ఆదివారం కవాడిగూడ డివిజన్‌లోని పుల్‌బాగ్‌లో రూ.18 లక్షలతో నూతనంగా నిర్మించే డ్రైనేజీ పైపులైన్, బండమైసమ్మనగర్‌లో రూ.7.50 లక్షలతో ఏర్పాటు చేసిన తాగునీటి పైపులైన్ పనులకు కార్పొరేటర్ రచనశ్రీతో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బండమైసమ్మనగర్‌లో ఇప్పటికే రెండు కోట్లకు పైగా నిధులతో అన్ని వీధుల్లో తాగునీటి, డ్రైనేజీ పైపులైన్లు ఆధునీకరణ అనంతరం వీడీసీ రోడ్లను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. బండమైసమ్మనగర్‌లో వీడీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని పుల్‌బాగ్, గగన్‌మహాల్‌లో నిర్మిస్తున్న డ్రైనేజీ పైపులైన్లతో స్థానిక సమస్యలు తొలగిపోతాయన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానికులు రాజకీయాలకు అతీతంగా సహకరించాలని అప్పుడే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. మాజీ కార్పొరేటర్ రవీందర్, నాయకులు ముఠా జైసింహ, బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటేష్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షులు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎంసీ మహేందర్‌బాబు, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు వల్లాల శ్యామ్‌యాదవ్, ఎస్‌డీ సాయికృష్ణ తదితరులున్నారు.

తాగునీటి గోస తీరింది..

ముషీరాబాద్: ఉమ్మడి రాష్ట్రంలో తాగునీటి కోసం హైదరాబాద్ బస్తీలు గోసపడేవని అటువంటి పరిస్థితిని మార్చి నగరానికి తాగునీటి కొరత రానివ్వకుండా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. 50 ఏళ్లైనా నగరానికి తాగునీటి కొరత రాకుండా దూరదృష్టితో తాగునీటి ప్రాజెక్టులు, పైపులైన్లు ఏర్పాటు చేశారన్నారు. జలమండలి ఆధ్వర్యంలో ఆదివారం అడిక్‌మెట్ లలితానగర్ కమ్యూనిటీహాల్‌లో 'మంచినీళ్ల పండుగ' దశాబ్ది వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో తాగునీటి కోసం నగరంలోని జలమండలి కార్యాలయాల వద్ద ఖాళీ బిందెల ప్రదర్శన తరచూ ఉండేవని రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ పరిస్థితి లేదన్నారు. కార్మిక నేత రాంబాబుయాదవ్, కార్పొరేటర్లు సునీతాగౌడ్, సుప్రియాగౌడ్, జలమండలి డైరెక్టర్ రవికుమార్, దామోదర్‌రెడ్డి, డీజీఎంలు మోహన్‌రాజ్, కార్తీక్‌రెడ్డి, మేనేజర్ జ్యోతి, నవీన్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, రామారావు, జైసింహ తదితరులు పాల్గొన్నారు.

'రాజకీయ ప్రత్యామ్నాయం బహుజనులదే'!


మాట్లాడుతున్న మద్దికాయల అశోక్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్రంలో భవిష్యత్తు రాజకీయ ప్రత్యామ్నాయం బహుజనులదేనని ఎంసీపీఐ(యూ) అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ అన్నారు. తెలంగాణ సమాజంలో 93 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలతో కూడిన బహుజన తెలంగాణ సమాజం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్ భవన్‌లో బీఎల్ఎఫ్ రాష్ట్ర వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మద్దికాయల అశోక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆరు దశాబ్దాలుగా బహుజన శ్రామికవర్గ ప్రజలు పోరాడి బలిదానాలు చేశారన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే, అంబేడ్కర్, పెరియార్ ఆలోచనల విధానాలతో కూడిన సైద్ధాంతిక రాజకీయ విధానాల ద్వారా బహుజనులు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలన్నారు. బీఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్, కన్వీనర్ దండి వెంకట్, వనం సుధాకర్, పర్వాతాలు, సభ్యులు వల్లపు ఉపేందర్‌రెడ్డి, సిద్ధిరాములు, గాజుల శ్రీనివాస్, సుకన్య తదితరులున్నారు.

నేడు దివ్యాంగుల మహాధర్నా


వల్లభనేని ప్రసాద్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఈనెల 19న డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ (డీఎస్‌డీ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్ సోమాజిగూడ రవాణాశాఖ కార్యాలయం ఎదుట దివ్యాంగులు, బధిరుల సమస్యలపై మహాధర్నా నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీ రాష్ట్ర అధ్యక్షులు వల్లభనేని ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కె.వెంకటేష్ గౌడ్, జాయింట్ సెక్రటరీ భారతీలు తెలిపారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలో వారు మాట్లాడుతూ.. దివ్యాంగులు, బధిరులకు ఉచితంగా లైసెన్స్ మంజూరు చేయాలని అన్ని జిల్లాల్లో డీపీఓ శాఖలో వివిధ కేటగిరీ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

రేపు ఏఐసీఎఫ్ వార్షికోత్సవ వేడుకలు

కాచిగూడ: ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ (ఏఐసీఎఫ్) 27వ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 20న మంగళవారం సాయంత్రం 6 గంటలకు సికింద్రాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు ఏఐసీఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఏకే గిడియోను బాబు తెలిపారు. ఆదివారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ స్పీకర్ బిషఫ్ జాషువ మందపల్లి, ఏఐసీఎఫ్ జాతీయ అధ్యక్షుడు గద్దపాటి విజయరాజు, ఏఐసీఎఫ్ ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా బిషఫ్ డాక్టర్ ఆహరోన్ మేడకు క్రైస్తవ సేవారత్న అవార్డును బహుకరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

దేశ ప్రజలను జాగృతం చేస్తున్న మన్‌కీబాత్


బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు


కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్

అంబర్‌పేట: ప్రధాని నరేంద్రమోదీ మన్‌కీబాత్ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గౌతమ్‌రావు అన్నారు. ఆదివారం ప్రధానమంత్రి మన్‌కీబాత్ 102వ ఎపిసోడ్‌ను గోల్నాకలో పార్టీ శ్రేణులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి మన్‌కీబాత్ దేశ ప్రజలను ఎప్పటికప్పుడు ఆయా అంశాల్లో చైతన్యవంతులను చేస్తుందన్నారు. బీజేపీ నాయకులు మూల రవీందర్‌గౌడ్, చింతల శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీధర్‌గౌడ్, కె.రవీందర్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాగ్‌అంబర్‌పేటలో..

◆ బాగ్‌అంబర్‌పేటలోని కార్పొరేటర్ కార్యాలయంలో ప్రధానమంత్రి మన్‌కీబాత్ కార్యక్రమాన్ని కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి వీక్షించారు.

కాచిగూడ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 102వ మన్‌కీబాత్ కార్యక్రమాన్ని ఆదివారం కాచిగూడలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్ తిలకించారు. బీజేపీ అంబర్‌పేట నియోజకవర్గ కన్వీనర్ శ్యామ్‌రాజ్, కన్నె రమేష్‌యాదవ్, సుభాష్ పటేల్, మల్లికార్జున్, ప్రతిభ, బీమ్‌రాజ్, ఆర్.సంతోష్, శంకర్, సాయిబాబా, ఎస్.రవియాదవ్, రాజ్‌కుమార్, సూరి, ఓంప్రకాష్, దినేష్, అజయ్, రామకృష్ణ తదితరులున్నారు.

మన్‌కీబాత్ అన్ని రంగాల వారికి స్ఫూర్తి..

చిక్కడపల్లి: మన్‌కీ బాత్ ప్రసంగం ద్వారా అన్ని రంగాల వారిలో ప్రధాని స్ఫూర్తిని పెంచుతున్నారని ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ప్రధాని 102వ మన్‌కీబాత్ ప్రసంగాన్ని ఆదివారం గాంధీనగర్ డివిజన్‌లోని జనప్రియ అబోడ్స్ వద్ద స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్, బీజేపీ నాయకులు, స్థానికులతో కలసి విన్నారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రజల్లో స్ఫూర్తి కలిగించే అనేక అంశాలను వెలుగులోకి తీసుకొస్తున్న గొప్ప నైపుణ్యత కలిగిన వ్యక్తి ప్రధాని అని కొనియాడారు. బీజేపీ నాయకులు వినయ్‌కుమార్, శ్రీకాంత్, ముత్యాలు, ఫైట్‌రాజు, నర్సింహ, లక్ష్మణ్‌యాదవ్, ఆనంద్‌రావు, రహమత్, అలీ, సంపత్‌యాదవ్, ప్రశాంత్, మనోహర్, వినీత్, మురళి, మితేశ్, అనిల్, సురేష్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ రంగంలో బహుజనులకు 'బీటా' తోడ్పాటు


మాట్లాడుతున్న బహుజన ఐటీ అసోసియేషన్ (బీటా) అధ్యక్షుడు శ్రీనివాస్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: సాఫ్ట్‌వేర్ రంగంలో బహుజనులకు 'బీటా' తోడ్పాటును అందిస్తుందని బహుజన ఐటీ అసోసియేషన్ (బీటా) అధ్యక్షుడు మనుబోతుల శ్రీనివాస్ అన్నారు. ఇంజినీరింగ్ తదితర ఉన్నత విద్యను అభ్యసించి కూడా భవిష్యత్ మార్గాలు తెలియకపోవడం లాంటి సమస్యలకు బీటా అసోసియేషన్ ఐక్యత, సహకారంతో వీటిని అధిగమించవచ్చన్నారు. ఈ మేరకు బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం బహుజన ఐటీ అసోసియేషన్ (బీటా) కాన్ఫరెన్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ.. బీటాలో సీనియర్స్, జూనియర్స్‌కి నైపుణ్యత నేర్పిస్తారన్నారు. ఐటీ ఉద్యోగాల్లో బహుజనుల ఐక్యత లోపించడం వల్ల ఉద్యోగ ప్రమోషన్‌కు కావాల్సిన నైపుణ్యతలు పొందడంలో వెనుకబడుతున్నారన్నారు బీసీ, ఎస్సీ, ఎస్టీ, బహుజనుల ప్రాముఖ్యత, వారి ఎదుగుదల సాఫ్ట్‌వేర్‌లో ఉన్న అడ్డంకుల గురించి బీటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐత ఎలేందర్ వివరించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో 'బీటా' సహకారం తదితర అంశాలపై చర్చించారు. బీటా సభ్యులు బాలప్రసాద్, బండారి శ్రీనివాస్, రాంచందర్, ప్రవీణ్, చైతన్య, అజయ్, విశ్వ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అధికారుల పాత్ర ప్రశంసనీయం

అంబర్‌పేట: ప్రజల కనీస అవసరాలైన తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తారని బీఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం 'మంచినీళ్ల పండుగ' పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జలమండలి అధికారులను ప్రత్యేకంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. రాష్ట్రాభివృద్ధిలో అన్ని ప్రభుత్వశాఖల అధికారుల కృషి ఎంతో ఉందని ఎడ్ల సుధాకర్‌రెడ్డి అన్నారు. మాజీ కార్పొరేటర్ పులి జగన్, సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, మురళీకృష్ణ, విజితారెడ్డి, రాహుల్ పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ధర్నా

మురుగునీటిలో ధర్నా చేపట్టిన కార్పొరేటర్ రవిచారి


ధర్నా చేస్తున్న కార్పొరేటర్ రవిచారి

ముషీరాబాద్: డ్రైనేజీ సమస్యను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ రవిచారి అన్నారు. గత 7 ఏళ్లుగా రాంనగర్ డివిజన్ రిసాలగడ్డ ఫైర్ స్టేషన్ వద్ద డ్రైనేజీ పొంగిపొర్లుతుందన్నారు. దీనిని పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం పొంగిపొర్లుతున్న డ్రైనేజీ నీటిలోనే ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రవిచారి మాట్లాడుతూ.. అధికారుల వైఫల్యం కారణంగా స్థానిక ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు ఇళ్లల్లోంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. ఈ సమస్యపై అనేక సార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించకపోతే జలమండలి ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

కుల వృత్తుల సంక్షేమానికి ఆర్థిక సాయంపై హర్షం


కొండూరు సత్యనారాయణ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కులవృత్తుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రూ. లక్ష ఆర్థిక సాయం పథకం చారిత్రాత్మకమైందని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల్లోని కులవృత్తుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తున్నామన్నారు. గత ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీలు, బలహీన వర్గాల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రాష్ట్రంలో బీసీ, ఎంబీసీ చేతివృత్తుల వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ పథకాన్ని బలహీన వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అభినందన

అంబర్‌పేట: దేశ ప్రతిష్టను క్రీడలు పెంచుతాయని మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిరెడ్డి అన్నారు. బాగ్‌అంబర్‌పేటకు చెందిన మోహన్‌చారి ఇటీవల జరిగిన తెలంగాణ మాస్టర్స్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా మోహన్‌చారిని ఆదివారం బుర్జుగల్లీలో కార్పొరేటర్ ఘనంగా సత్కరించి అభినందించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, స్థానిక నాయకులు సంజీవచారి, సందీప్ తదితరులున్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నిరసనలో పాల్గొన్న వివిధ ప్రజాసంఘాల నాయకులు

ముషీరాబాద్: ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, కళాకారులపై అక్రమంగా మోపిన 'ఉపా' కేసులను వెంటనే ఎత్తి వేయాలని పీఓడబ్ల్యూ, పీడీఎస్‌యూ, ఐఎఫ్టీయూ, అరుణోదయ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూ డెమాక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు 2022 ఆగస్టు 19న పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ కామ్రేడ్ పి.సంధ్య, తదితర మేధావులు, ప్రజా సంఘాల నాయకులపై తప్పుడు పద్ధతుల్లో రాజద్రోహ కుట్ర కేసు 'ఉపా' కేసును నమోదు చేశారని ఇది సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోవర్ధన్, ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అనురాధ, జిల్లా నాయకులు శివబాబు, రాము, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పరశురాం, రాష్ట్ర నాయకులు రియాజ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంద నవీన్, నాగరాజు, వేణు, సరళ, భారతి, రేణుక, సైదులు, శివాజీ, శేషు, శివప్రసాద్ తదితరులున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

కాచిగూడ: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అడ్మిన్ ఎస్సై హెచ్. నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడ రైల్వేస్టేషన్ పార్కింగ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి (55) చనిపోయి ఉన్నాడు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పెండెగంటి రాంమోహన్‌రావు

విద్యార్థులకు మెడల్స్ ప్రదానం

కాచిగూడ: ప్రస్తుతం నెలకొన్న పోటీ పరిస్థితులను తట్టుకుని విద్యార్థులు రాణించాలని వాసవి అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ అధ్యక్షుడు పెండెగంటి రాంమోహన్‌రావు అన్నారు. అవోపా బ్యాంక్‌మెన్ చాప్టర్ హైదరాబాద్ అధ్యక్షుడు పీ.వీ.రమణయ్య అధ్యక్షతన ఆదివారం కాచిగూడలోని వైశ్యహాస్టల్‌లో జరిగిన సమావేశంలో టీఎస్ ఎంసెట్, టీఎస్ ఈ-సెట్ పోటీ పరీక్షల్లో మొదటి వేయి ర్యాంకుల లోపు ర్యాంకులు సాధించిన 65 మంది వైశ్య విద్యార్థులను బంగారు పతకాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, రాష్ట్ర పోలీసు హౌసింగ్ చైర్మన్ కె.దామోదర్, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, గంజి సుధాకర్, ఆకెళ్ల రాఘవేంద్రరావు, బండారు సుబ్బారావు, పబ్బతి వెంకట రవికుమార్, ఎస్.రాజమౌళి తదితరులు పాల్గొని మాట్లాడారు. ఇద్దరు ఐఐటీ పేద విద్యార్థులను 4 ఏళ్ల పాటు చదివించే బాధ్యతను తీసుకుంటామని పి.రాంమోహన్‌రావు ప్రకటించారు. ఎం.అభినీత్, ఆర్ఎస్‌వీ. బద్రినాథ్, కె.రామానందం, టీఎల్‌వీ రావు, పీకే. బాలాజీ, కేవీఎస్ గుప్తా తదితరులున్నారు.

గిరిజన బంధు ప్రవేశపెట్టాలి


మాట్లాడుతున్న ఎరుకల సంఘం అధ్యక్షులు కెంబసరం కృష్ణ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: దళితబంధు తరహాలో గిరిజనుల కోసం గిరిజనబంధు పథకం తీసుకువచ్చి ఎరుకల కుటుంబాలకు కూడా రూ.10 లక్షల చొప్పున అందించాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెంబసరం కృష్ణ, కూరాకుల కృష్ణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వారు మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో వెనుకబడిన ఎరుకల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు తమ ఓటు వేసే యంత్రాలుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు సత్యనారాయణ, చంద్రయ్య, పాండు, దాసరి నర్సింహ్మ, రవి, ఎల్లయ్య, కృష్ణ, అశోక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం కృషి


'మంచినీళ్ల పండుగ' కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట: చారిత్రాత్మక హైదరాబాద్ నగర దాహార్తిని తీర్చేందుకు సీఎం కేసీఆర్ ఎంతో దూర దృష్టితో కృష్ణాగోదావరి నీటిని నగరానికి తీసుకొచ్చారని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తా వద్ద 'మంచినీళ్ల' పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జలమండలి అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి మూసీనదిపై రూ.400 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న సివరేజీ ప్లాంట్‌ను సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. అలీకేఫ్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సభావేదికకు ర్యాలీగా వచ్చారు. వేదికపై జలమండలి అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో మిషన్ భగీరథ పథకంతో సామాన్యుడి దాహార్తిని తీర్చారన్నారు. నగరంలో ప్రతి వేసవిలో జలమండలి కార్యాలయం ఎదుట మహిళలు తాగునీటి బిందెలతో ధర్నాలు ఉండేవని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. కార్పొరేటర్లు విజయ్‌కుమార్‌గౌడ్, దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, డీఎంసీ వేణుగోపాల్, డీజీఎంలు విష్ణువర్ధన్‌రావు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.


జలమండలి అధికారులు, సిబ్బందిని సన్మానిస్తున్న మాజీ కార్పొరేటర్ ఎక్కాల చైతన్య కన్నా

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..

కాచిగూడ: తెలంగాణ అవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం కాచిగూడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ ఎక్కాల చైతన్య కన్నా ఆధ్వర్యంలో మంచినీళ్ల పండుగను పార్టీ కార్యకర్తలు, నేతలు వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా జలమండలి జీఎం రామకృష్ణ, డీజీఎం సన్యాసిరావు, మేనేజర్ గాజుల భావన, సిబ్బందిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. బీఆర్ఎస్ నేతలు ఎక్కాల కన్నా, ఆశోక్ రెడ్డి, శివరాజ్, సాగర్, శేఖర్, నర్సింగ్, కొండయ్య, అంజమ్మ, సునీత, లక్ష్మి, ప్రియ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.